Sakshi, Hyderabad
Wednesday, August 04,2016

# గ్యాస్‌పైపు లైన్ల ఏర్పాటుకు ఒప్పందం

సాక్షి, హైదరాబాద్: అమరావతి పరిసర జిల్లాలతో పాటు పశ్చిమగోదావరి జిల్లాలో గ్యాస్‌పైపు లైన్లు వేసేందుకు గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్), హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్‌లు ఒప్పందం కుదుర్చుకున్నాయి. విజయవాడలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో రెండు సంస్థల ప్రతినిధులు ఈ మేరకు అంగీకారపత్రాలపై సంతకాలు చేశారు. గ్యాస్‌పైపు లైన్ల ఏర్పాటుకు వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు వారికి సూచించారు.